



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

# గుంటూరు పల్నాడు

గురువారం 16 అక్టోబర్ 2025 - పేజీలు 8

## దర్గా హుండీ లెక్కింపులో..

- హుండీ ద్వారా వచ్చిన నాణేల మొత్తాన్ని ప్రైవేటు వ్యక్తులకు తక్కువ మొత్తానికి ఇస్తున్నారు
- ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖాజావలి

# అక్రమాలను అరికట్టరూ..!

**పెదకాకాని మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన పెదకాకానిలో వేంచేసి ఉన్న హజరత్ సయ్యద్ బాజీ షహీద్ ఔలియా దర్గా హుండీ లెక్కింపులలో జరుగుతున్న అక్రమాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్స్ బోర్డు, అధ్యక్షులు స్పందించి అరికట్టాలని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖాజావలి డిమాండ్ చేశారు. బుధవారం పెదకాకానిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో షేక్ ఖాజావలి మాట్లాడుతూ హజరత్ సయ్యద్ బాజి షహీద్ ఔలియా హుండీ నాణెములను నేరుగా బ్యాంకులో జమ చేయించి, ప్రైవేటు వ్యక్తులకు యివ్వకుండా వీడియో ఫోటో గ్రాఫర్లను మార్చి



**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్బోర్డు ఆధ్వర్యంలో నడుస్తున్న దర్గా నందు ప్రతి మూడు నెలలకొకసారి దర్గాలో హుండీలు లెక్కిస్తున్నారని ఆ సమయంలో రాష్ట్ర వక్ఫ్బోర్డు నుండి వచ్చిన ప్రత్యేక అధికారులు నిబంధనలు పాటించకుండా తమ ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని షేక్ ఖాజావలి తెలిపారు.**

హుండీ లెక్కింపు సమయంలో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ఆయన కోరారు. స్థానిక వ్యక్తులను తీసుకొని హుండీ లెక్కింపు చేయిస్తున్నారని వీడియో గ్రాఫర్ కూడా స్థానిక వ్యక్తినే నియమించి వారికి అవసరమైన దృశ్యాలనే చిత్రీకరించి మిగతా వాటిని డిలీట్ చేయిస్తున్నారని అన్నారు. ప్రతిసారి హుండీ లెక్కల్లో పెద్ద ఎత్తున అక్రమాలు, మోసాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. హుండీ

వివరాలు 2లో...

## రైలులో ప్రయాణికురాలిపై
# అత్యాచారం..!

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** పల్నాడు జిల్లా ప్రాంతంలో రైలులో ప్రయాణిస్తున్న ఒక ఒంటరి మహిళపై వ్యక్తి అత్యాచారానికి పాల్పడిన ఘటం బుధవారం వెలుగు చూసింది. వివరాలు ఇలా ఉన్నాయి. గుంటూరు నుంచి వెళుతున్న ఒక రైలులో పెదకూరపాడు సమీపంలో మహిళపై అత్యాచారం జరిగినట్లు తెలిసింది. రాజమహేంద్రవరంలో ఒక మహిళ సంత్రగచి ప్రత్యేక ట్రైన్ ఎక్కింది.. రైలు గుంటూరు చేరుకునేసరికి ఆమె ప్రయా ణిస్తున్న బోగీ మొత్తం ఖాళీ. అయింది. రైలు కదులు తుండగా ఒక 40 ఏళ్ల వ్యక్తి ఆ భోగి వెంట వెళుతూ రైల్లో ఉన్న మహిళను ప్రాధేయపడి రైలు ఎక్కాడు. ఆ భోగిలో ఒంటరిగా ఉన్న మహిళను ఆ వ్యక్తి కత్తితో 40ఏళ్ల వ్యక్తి కత్తితో బెదిరించాడు. హ్యాండ్ బ్యాగ్, సెల్ ఫోన్ లాక్కొని, డబ్బులు తీసుకొని అత్యాచారం చేసినట్లు సమాచారం. బాధితురాలపై అత్యాచారం చేసిన వ్యక్తి పెదకూరపాడు స్టేషన్ వద్ద దిగి పారిపోయినట్లు బాధితురాలు చెబుతోంది. బాధిత మహిళ చర్లపల్లికి రాగానే నేరుగా సికింద్రాబాద్ జిఆర్పీ పోలీసులకు జరిగిన ఉదంతంపై ఫిర్యాదు చేసింది. ప్రస్తుతం రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడి కోసం గాలిస్తున్నారు.



## ఆర్.వి.ఆర్‌లో "నేషనల్ ఇన్నోవేషన్ డే" వేడుకలు

గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: ఇండియాను ఇన్నోవేషన్ హబ్‌గా మార్చే దిశగా విద్యార్థులు సృజనాత్మక ఆవిష్కరణలకు నాంది పలకాలని, భారత విజ్ఞాన ప్రగతికి డా.ఏ.పి.జె. అబ్దుల్ కలాం మార్గదర్శకులని %ణ=ణూ% శాస్త్రవేత్త, %=జ×% మాజీ డైరెక్టర్ డా.ఏ.పి.జె. అబ్దుల్ కలాం సహోద్యోగి డా.సుబీర్ కుమార్ చౌధురి పేర్కొన్నారు. స్థానిక చౌడవరంలోని ఆర్.వి.ఆర్ %డ% జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో భారత మాజీ రాష్ట్రపతి డా.ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని కళాశాల %=ఎ=జీజజజు-్రూ% ఫౌండేషన్ (%ఱదీ×%) ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ ఆవిష్కరణ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తొలుత ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిధులు, కళాశాల సిబ్బంది డా.ఏ.పి.జె. అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డా.సుబీర్ కుమార్ చౌధురి మాట్లాడుతూ... భారతదేశ రక్షణ రంగాన్ని బలోపేతం చేసిన క్షిపణి, అణు కార్యక్రమాలలో జరిపిన ప్రయోగాలను మరియు అంతరిక్ష పరిశోధనా రంగంలో తొలి నాటి నుండి, నేటి వరకు సాధించిన విజయాలను విద్యార్థులకు వివరించి డాక్టర్ కలాం గారితో తమకున్న అనుబంధాన్ని, ఆయన ఆశయాలను గుర్తు చేసుకున్నారు. అంతరిక్ష పరిశోధనా రంగ ప్రగతిలో భారత్ వేగంగా పురోగతి సాధిస్తూ ప్రపంచ అగ్రదేశాల సరసన నిలిచిందని, డిజిటల్ ఎకానమీ పెంచుతూ గ్లోబల్ టెక్నాలజీ లీడర్‌గా భారత స్థానాన్ని సుస్థిరం చేసేందుకు యువ ఇంజనీర్లు సృజనాత్మక ఆలోచనలతో పరిశోధన, ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. కార్యక్రమానికి విశిష్ట అతిధిగా పాల్గొన్న హీలెక్స్ సంస్థ కో-ఫౌండర్ %డ% సీ.ఈ.ఓ డా.పౌలమీ చౌధురి

మిగతా 2 లో..



## ఎన్‌సీసీ గ్రూప్ హెడ్‌క్వార్టర్‌ను సందర్శించిన ఏపీ, తెలంగాణ ఎన్‌సీసీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్

**గుంటూరు, విద్య మేజర్ న్యూస్:** డిప్యూటీ డైరెక్టర్ జనరల్, ఎన్‌సీసీ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ డైరెక్టరేట్ ఎయిర్ కమోడోర్ నర్సింగ్ సైలాని బుధవారం ఎన్‌సీసీ గ్రూప్ హెడ్‌క్వార్టర్స్, గుంటూరు ను సందర్శించారు. ముందుగా 25 ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ, గుంటూరు కేడెట్లు ఘనమైన గార్డ్ ఆఫ్ ఆనర్ ఇచ్చి స్వాగతించారు. అనంతరం ఆయన గ్రూప్ హెడ్‌క్వార్టర్స్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా దేశంలోని పాఠశాల స్థాయి నుండి కళాశాల లో చదివే వివిధ రకాల విద్యార్థిని విద్యార్థులకు ఎన్.సి.సి. శిక్షణ అందించటం జరుగుతుందని తెలిపారు. ఎన్.సి.సి అనేది ఒక వ్యక్తిని క్రమశిక్షణలో నడిపేందుకు ఎంతో ఉపయోగపడుతుందని అంతేకాకుండా దేశం పట్ల, సమాజం పట్ల బాధ్యతను గుర్తు చేస్తూ సమాజానికి సేవ చేయాలనే భావాన్ని పెంపొందించేందుకు ఎన్.సి.సి. ఎంతో దోహదపడుతుందని అన్నారు. ముఖ్యంగా ఎన్.సి.సి. ని సెకండ్ లైన్ ఆఫ్ డిఫెన్స్ గా అభివర్ణిస్తారని అటువంటి అత్యున్నత గుర్తింపు కలిగిన ఎన్.సి.సి. ద్వారా అన్ని రకాల అంశాలను కూడా నేర్చుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ ఎన్.సి.సి ద్వారా శిక్షణ పొందిన విద్యార్థులు దేశంలోని వివిధ ప్రాంతాల యొక్క సామాజిక సాంస్కృతిక అంశాలను పై అవగాహన పెంపొందించుకోవటమే కాకుండా దేశం పట్ల తమ యొక్క బాధ్యతను గుర్తు చేస్తూ అందరం సమానమనే భావాన్ని పెంపొందించి పరిపూర్ణమైన వ్యక్తిగా నిలబడేందుకు ఎన్.సి.సి. తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. గ్రూప్ కమాండర్ కల్నల్

2 లో





## ఆర్మీ మేజర్ భరద్వాజ్ సేవలు గర్వకారణం

గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్:

ఆర్మీ మేజర్ భరద్వాజ్ సేవలను దేశం గుర్తిస్తుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. దేశ సేవలో వీరమరణం పొందిన మేజర్ టి.ఎస్.టి. భరద్వాజ్ పార్థివ దేహానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఘనంగా నివాళులు అర్పించారు. లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సంగడి గుంటకు చెందిన మేజర్ టి.ఎస్.టి. భరద్వాజ్ భారతీయ ఆర్మీలో మేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. మంగళవారం రాజస్థాన్‌లోని సైనిక శిబిరంలో యుద్ధ విన్యాసాలు జరుగుతుండగా జరిగిన ప్రమాదంలో ఆయన వీరమరణం పొందారు. దేశ రక్షణే ధ్యేయంగా విధులు నిర్వహిస్తూ దేశ సేవలో అసువులు బాసిన మేజర్ భరద్వాజ్ అందరికీ స్ఫూర్తిదాయకులని ఎస్పీ పేర్కొన్నారు. మేజర్ టి.ఎస్.టి. భరద్వాజ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని పేర్కొన్నారు. అనంతరం ఎస్పీ మేజర్ తండ్రి ఉపేంద్ర కుమార్, కుటుంబ సభ్యులతో మాట్లాడి, ధైర్యం చెప్పారు. అంతిమ యాత్రలో పాల్గొనీన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు మున్సిపల్ కమిషనర్ పులి శ్రీనివాసులు ,గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ , ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దేశాభివృద్ధికి యువత బాధ్యత తీసుకోవాలి




**గుంటూరు, మేజర్ న్యూస్:** స్టానిక తెల్లాకుల జాలయ్య పోలిశెట్టి సోమసుందరం (స్వయం ప్రతిపత్తి) కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో బుధవారం పూర్వపు రాష్ట్రపతి భారత రత్న స్వర్గీయ డాక్టర్ అవుల్ పకీర్ జైనుల్బదీన్ అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా జాతీయ సేవా పథకం వారి ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర కళాశాల ల పరిధిలో "ఏపిజె అబ్దుల్ కలాం ది పీపుల్స్ ప్రెసిడెంట్ " అనే అంశం మీద అంతర్జాలంలో వక్తృత్వ పోటీ నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బివిహెచ్ కామేశ్వర శాస్త్రి పేర్కొన్నారు. ఈ పోటీలలో టి జె పి యస్ కళాశాల (గుంటూరు )జె.యం జె మహిళా కళాశాల (తెనాలి), సెయిన్టైంట్స్ మహిళా కళాశాల (గుంటూరు), ప్రభుత్వ కళాశాల మహిళా కళాశాల(గుంటూరు) వారు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్ద స్థానాలు కైవసం చేసుకున్నారు. జె కె సి కళాశాల (గుంటూరు), సిమ్స్ కళాశాల (గుంటూరు) వారు కన్సలేషన్ బహుమతులు పొందారు. కళాశాల సెక్రటరీ మరియు కరెస్పాండంట్ కె వి బ్రహ్మం చేతుల మీదుగా విజేతలకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సెక్రటరీ మాట్లాడుతూ సాధారణ కుటుంబం లో జన్మించినప్పటికీ మొక్కవోని దీక్ష తో, పట్టుదలతో, ఆత్మ విశ్వాసం తో గొప్ప స్థాయికి చేరుకున్న మహోన్నత వ్యక్తి కలాం గారని, దేశ రక్షణ కోసం సరికొత్త ఆయుదాలు సృష్టించి, మన దేశానికి గొప్ప శక్తిని ఇచ్చిన క్షిపణి మాంత్రికుడని, యువత గొప్ప కలలు కని వాటిని పట్టుదల తో సాధించుకోవాలని చెప్పారని పేర్కొన్నారు. నేటి యువత కు స్ఫూర్తి ప్రధాత అబ్దుల్ కలాం అని గుంటూరు జిల్లా జాతీయ సేవా పథకం నోడల్ అధికారి డాక్టర్ జె వి సుధీర్ కుమార్ పేర్కొన్నారు. దేశాబివృద్ధి కి యువత బాధ్యత తీసుకోవాలి తెలిపారు. కార్యక్రమం లో ఎన్ యస్ యస్ విద్యార్థులు వంశీ, కోటేశ్వరరావు, మరనాత, ఐశ్వర్య, షారున్, నాజ్,ని పాల్గొన్నారు




# దర్గా హుండీ లెక్కింపులో.. అక్రమాలను అరికట్టరూ..!

మొదటి పేజీ తరువాత..

పేర్కొన్నారు. హుండీ కౌంటింగ్ చేసే వ్యక్తులు ఇ.ఓ. తోపాటు హెడ్ ఆఫీసు నుండి వచ్చిన టీమ్ సభ్యులు కుమ్మకై హుండీలోని నోట్లను దొంగలిస్తున్నారని వీడియో గ్రాఫర్ కూడా ఆ వ్యక్తుల వద్దనే వుండి దొంగతనాన్ని కవర్ చేయకుండా కప్పి పుచ్చుతున్నట్లు తెలిపారు అంతేగాకుండా హుండీ ద్వారా వచ్చిన నాణేల మొత్తాన్ని ప్రైవేటు వ్యక్తులకు తక్కువ మొత్తానికి ఇస్తున్నట్లు తెలిపారు దర్గా ప్రాంగణంలో ఒక భక్తుడు నిర్మించిన షెడ్డు, భక్తుల వసతి మరియు వంట కోసం ఏర్పాటు చేస్తే దుర్గా ప్రాంగణంలో టెంట్ హౌస్ నిర్వహించుకునే ఓ వ్యక్తి ఆ షెడ్డున అక్రమంగా ఆక్రమించుకున్నాడని దీంతో వర్షాకాలంలో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు ఆ టెంట్ హౌస్ ను వెంటనే తొలగించేందుకు దర్గా ఇ.ఓ.కి రాష్ట్ర వక్స్ బోర్డ్ అధ్యక్షులు తగిన ఆదేశాలు యివ్వవలసినదిగా షేక్ ఖాజావలి కోరారు.

# అబ్దుల్ కలాం గారికి ఘన నివాళులు



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్:** భారతరత్న మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని , రాజకీయ పార్టీల నాయకులు స్వచ్ఛంద సేవా సంస్థలు ఘనంగా నివాళులర్పించాయి. కార్యాలయాల్లోనూ రైల్వే స్టేషన్ మార్గంలోని విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

భారతరత్న మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నకరికల్లు మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి, పల్నాడు జిల్లా యూత్ వింగ్ జనరల్ సెక్రెటరీ కంటమనేని రామచంద్రరావు, బలిజేపల్లి గురవయ్య , మైనార్టీ సెల్ అధ్యక్షులు నాగూర్ భాష , మున్సిపల్ నాయకులు, తులసి సాంబశివరావు, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి గుంటూరు జానీ, రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రెటరీ షేక్ మాబు, రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్ తదితరులు ఉన్నారు,

## స్ఫూర్తి ప్రదాత డా. అబ్దుల్ కలాం

స్వామి వివేకానంద చైతన్య భారతి, సత్తెనపల్లి ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ రోడ్డులోని అబ్దుల్ కలాం విగ్రహం వద్ద ఈరోజు ఉదయం నిర్వహించిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమంలో స్వామి వివేకానంద చైతన్య భారతి సభ్యులు ప్రతాపసింహ శాస్త్రి ఉపాధ్యక్షులు పుట్టి సాంబశివరావు లు కలాం సేవలను కొనియాడారు. కార్యక్రమ ప్రారంభంలో సంస్థ సభ్యులు వేదాద్రి, అన్నం కృష్ణ, రవికుమార్లు కలాంగారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంస్థ సభ్యులు అబ్బూరి స్వామి వివేకానంద చైతన్య భారతి అనే సంస్థను డాక్టర్ జి శ్రీసర్ అధ్యక్షతన స్థాపించడం జరిగిందని తెలియజేశారు. కార్యక్రమ ప్రారంభంలో అబ్దుల్ కలాంగారి విగ్రహమునకు సంస్థ సభ్యులు వేదాద్రి, అన్న%శీ% కృష్ణ, రవికుమార్లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, చలువాది సత్యనారాయణ,ఏడుకొండలు, రెడ్ క్రాస్ పట్టణ అధ్యక్షులు ఆళ్ల శేఖర్, ఆర్ఎస్ఎస్ సభ్యులు రాంబాబు తదితరులు ఉన్నారు.,

# పచ్చదనం- పరిశుభ్రతపై శిక్షణ

**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్:** సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా పరిశుభ్రత, పచ్చదనం పై హరిత రాయబారులకు, షెడ్ మిత్రా లకు శిక్షణా కార్యక్రమం ను నిర్వ దించామని ఎంపిడిఓ బండి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో బుధ వారం శిక్షణ ను ప్రారంభించిన ఎం పీ డీ వో మాట్లాడుతూ హరిత రాయబారులు గ్రామాల్లో పారిశుధ్య పనులు చేయడం పట్ల సంపూర్ణ శ్రద్ధ వహించాలని పిలుపునిచారు. ప్రధాని నరేంద్ర మోడీ స్వచ్చత ను దైవత్వం తో పోల్చారని, అలాంటి స్వచ్చత ను పెంపొందించటం లో హరిత రాయబారులు కీలకమైన పాత్ర పోషించాలని పేర్కొన్నారు.ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి నెల మూడవ శనివారం రాష్ట్ర వ్యాప్తం గా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో పారిశుధ్యం పచ్చదనం పట్ల అవగాహన కల్పించి ప్రజల భాగస్వామ్యం తో రాష్ట్రం లో పచ్చదనం పరిశుభ్రత ను పెంపొందిస్తున్నారని చెప్పారు. శిక్షణ లో భాగంగా గ్లోబల్ హ్యాండ్ వాష్ డే ను నిర్వహించారు. శిక్షణలో భాగంగా పరిశుభ్రత– పచ్చదనం, ఘన వ్యర్థాల నిర్వహణ మరియు ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, స్వచ్ఛ రథం, హరిత రాయబారుల హక్కులు మరియు అవకాశాలు అనే అంశాలపై అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శులు కుంభ వెంకటేశ్వర్లు, చెల్లంచెర్ల శ్రీనివాస్ రావు, కాల్వపల్లి అంజి రెడ్డి, చిలువూరి కృష్ణ ప్రసాద్ లు మాస్టర్ ఆఫ్ ట్రైనర్ లు గా వ్యవహరించారు.

# ఆర్.వి.ఆర్ లో "నేషనల్ ఇన్నోవేషన్ డే" వేడుకలు

మొదటి పేజీ తరువాత..




మాట్లాడుతూ స్టార్టప్‌లు మరియు నూతన ఆవిష్కరణలు భారత యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు కల్పిస్తాయని తెలిపారు. ఆవిష్కరణలు దేశ ప్రగతికి మూలాధారాలని, యువ ఇంజనీర్లు సాంకేతికతను సమాజ శ్రేయస్సు దిశగా మలచాలని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా.జగదీష్ కె. మద్దినేని ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు పరిశోధన పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని, డా.ఏ.పి.జె. అబ్దుల్ కలాం గారు గుంటూరు నగర పర్యటనకు వచ్చిన సందర్భంలో సాంకేతిక సృజనాత్మకతతో తమ కళాశాల విద్యార్థులు సాధించిన అనేక విజయాల పై అభినందించారని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ ఈ సందర్భంగా వారు గుర్తు చేసారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, అకడమిక్ అండ్ ఆర్ డి డైరెక్టర్ డా: కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాస రావు, డా.ఎం.వి.పి.చంద్రశేఖర్ రావు, డా.ఆర్.హఫీజ్ బాషా, డా.శోభా, డా.ఎస్.రాధికా, కళాశాల అధ్యాప సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇండస్ట్రియల్ పార్ట్‌నర్‌షిప్ డ్రైవ్ పోస్టర్ ఆవిష్కరణ




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఏపీఐఐసీ – ఇండస్ట్రీ పార్ట్‌నర్‌షిప్ డ్రైవ్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా జిల్లాలో విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ పోస్టర్ ను కలెక్టర్ బుధవారం విడుదల చేశారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న భాగస్వామ్య సదస్సు (పార్ట్‌నర్షిప్ సుమ్మిట్) లో భాగంగా ఈ పోస్టర్ ను ఆవిష్కరించారు. భాగస్వామ్య సదస్సు పై సంబంధిత వర్గాల్లో అవగాహన, భాగస్వామ్యం కల్పించదానికి అక్టోబర్ 15 నుండి నవంబరు 15వ తేదీ వరకు, నెల రోజులపాటు కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ చెప్పారు. భాగస్వామ్య సదస్సులో జిల్లా నుండి ఎక్కువ మంది భాగస్వామ్యం ఉండాలని కోరారు. నెల రోజుల పాటు జరిగే కార్యక్రమంలో ప్రతిరోజు వివిధ అంశాలను చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ఏపీఐఐసీ – ఇండస్ట్రియల్ పార్ట్‌నర్‌షిప్ డ్రైవ్ భాగంగా విస్తృత కార్యక్రమాలు ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. పరిశ్రమల వృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ సమానంగా సాగాలని ఇందులో భాగంగా జిల్లా పరిధిలో పరిశ్రమల ఆధునికీకరణ, పర్యావరణ పరిరక్షణ, పరిశ్రమల అభివృద్ధి, శుభ్రత కార్యక్రమాలను ప్రోత్సహించే దిశగా జరుగుతుందని తెలిపారు. పరిశ్రమల అభివృద్ధి ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వాహక ఇంజనీరు ఎం.డి.నజీనా బేగం, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ డాక్టర్ ఎం.ఎల్ నరసింహారావు, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఏ. జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌సీసీ గ్రూప్ హెడ్‌క్వార్టర్‌ను సందర్శించిన ఏపీ, తెలంగాణ ఎన్‌సీసీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్

మొదటి పేజీ తరువాత..

సుదన్షు దుబే ప్రస్తుత శిక్షణ సంవత్సరంలో గుంటూరు ఎన్‌సీసీ గ్రూప్ హెడ్‌క్వార్టర్స్ చేపట్టిన వివిధ శిక్షణా కార్యక్రమాలు మరియు సామాజిక సేవా కార్యక్రమాలపై డీడీజీకి వివరణ ఇచ్చారు. తరువాత ఎయిర్ కమోడోర్ సైలాని 1 (ఏ) ఇంజినీర్ కంపెనీ ఎన్‌సీసీ, గుంటూరు ను సందర్శించి, జరుగుతున్న శిక్షణా మరియు పరిపాలనా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్శన సందర్భంగా, వివిధ జాతీయ స్థాయి పోటీలలో విజయం సాధించి గుంటూరు గ్రూప్‌కు కీర్తి తెచ్చిన కేడెట్లను ఆయన సత్కరించారు. ఎయిర్ కమోడోర్ సైలాని ఈ సందర్శన గుంటూరు ఎన్‌సీసీ గ్రూప్ కేడెట్లు మరియు సిబ్బందికి ప్రేరణ మరియు ఉత్సాహాన్ని నింపింది.

# డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంకు ఘన నివాళులు



**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** మాజీ రాష్ట్రపతి భారతరత్న డా. ఏపీజే అబ్దుల్ కలాంకు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఘనంగా నివాళులు అర్పించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అబ్దుల్ కలాం జయంతి బుధవారం జరిగింది. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలితో కలసి అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 'మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా కీర్తి గడించిన మహనీయులు ఏపీజే అబ్దుల్ కలాం అన్నారు. దేశంలో అత్యున్నతమైన రాష్ట్రపతి పదవికి వన్నె తీసుకువచ్చారని కొనియాడారు. సామాన్య కుటుంబం నుంచి దేశం గర్వించదగిన శాస్త్రవేత్తగా ఎదిగిన అబ్దుల్ కలాం తన ప్రసంగాలతో యువతలో స్ఫూర్తి నింపారని, ఆయన జయంతిని ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా జరుపుకోవడం మనందరికీ గర్వకారణం అని చెప్పారు. ఎందరికో ఆదర్శంగా నిలిచిన అబ్దుల్ కలాం సేవలను, ఆశయాలను స్మరించుకుంటూ ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో పూర్ణచంద్రరావు, సెక్షన్ సూపరింటెండెంట్ లు మల్లేశ్వరి , కళ్యాణి, కలెక్టరేట్ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక కార్యకర్త ముత్యం బాలగంగాధర్ రెడ్డి




**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్ :** పల్నాడులోని పిడుగు రాళ్ల పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా వద్ద ఉన్న జాతిపిత మోహన్ దాస్ కరంచంద్ గాంధీ విగ్రహం వద్ద సామా జిక కార్యకర్త ముత్యం బాలగంగాధర రెడ్డి విన్నవిస్తూ బుధవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. రైతు లేనిదే రాజ్యం లేదు అంటూ.. రైతులు కొంటున్న పురుగుమందులపై 18 శాతం, ఎరువులపై, బయో మందులపై, డ్రిప్ ఇరిగేషన్ పై, న్యూట్రిన్స్ పై, వ్యవసాయ రంగ ఉత్పత్తులపై, వ్యవసాయ పరికరాలపై, ట్రాక్టర్ల పై, ట్రాక్టర్ టైర్లపై, ట్రాక్టర్ విడిభాగాలపై 5 శాతం జీఎస్టీని మన దేశానికి వెన్నుముకైనా రైతుల నుండి వసూలు చేయటం సిగ్గుచేటు. పాలకులారా! వెంటనే వీటిపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేసి రైతులను ఆదుకోండి, దేశభక్తిని చాటండి, వ్యవసాయ పరికరాలపై, ట్రాక్టర్ల పై, ట్రాక్టర్ టైర్లపై, ట్రాక్టర్ విడిభాగాలపై, ఐదు శాతం జీఎస్టీని మనదేశానికి వెన్నుముక అయిన రైతుల నుండి వసూలు చేయటం సిగ్గుచేటు పాలకులారా వెంటనే వీటన్నిటిపై ఉన్న జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని, రైతు నాదుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కోరుతూ..ఈ నెల 10వ తారీఖు వరకు రిలే నిరాహార దీక్ష చేస్తున్నామని వెల్లడించారు.



## లారీ కిందకు దూసుకు వెళ్లిన బైక్

**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్:** నరసరావుపేట%-%గుంటూరు రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అతి వేగంగా వెళ్తున్న బసంతి గణేష్, (26) రాగి హనుమంత చారి (31) సంవత్సరాలు అనే ఇద్దరు యువకులు టర్నింగ్ వద్ద లారీని ఢీకొనడంతో బైక్ లారీ వెనుక టైర్ల మధ్య ఇరుక్కుపోయింది. ఈ ప్రమాదంలో బసంతి గణేష్ అక్కడికక్కడే మృతి చెందగా, రాగి హనుమంత చారి పరిస్థితి విషమంగా ఉంది సమాచారం అందుకున్న రెండవ పట్టణ పోలీసు సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతులు, గాయపడినవారు ఇద్దరూ కారంపొడి గ్రామానికి చెందినవారిగా గుర్తించారు. అనంతరం రెండవ పట్టణ సీఐ హైమారావ్ పర్యవేక్షణలో లారీలో ఇరుక్కున్న ద్విచక్ర వాహనాన్ని బయటకు తీశారు.

## అంగన్వాడిలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**పెదకూరపాడు మేజర్ న్యూస్:** 75 తాళ్లూరు గ్రామంలోని అంగన్వాడి 3 సెం టర్ నందు అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి అంగన్వాడీ కార్యకర్త తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ జిల్లా నాయకురాలు కొల్లి లక్ష్మీనరసమ్మ నివాళులర్పించారు.నేటి యువత అబ్దుల్ కలాం ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు.హెల్పర్ ఏసమ్మ,గర్భిణీలు,తల్లులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థుల అప్రమత్తంగా ఉండాలి




**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్:** సైబర్ నేరాలపై విద్యార్థిని విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని కొత్తపేట సీఐ ఎం వీరయ్య తెలిపారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ మహిళా కళాశాలలో విద్యార్థిని, విద్యార్థిలకు సైబర్ నేరాల పై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు గుర్తు తెలియని వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని, మొబైల్లో తెలియని లింకులు, సందేశాలు, ఫ్రెండ్ రిక్వెస్టులను ఓపెన్ చేయ కూడదన్నారు.బ్యాంక్ వివరాలు లేదా ఓటీపీ లను ఎవరికి పంపించ కూడదన్నారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్కి కాల్ చేయాలన్నారు. అలాగే www.cybercrime.gov.in వెబ్సైట్లో ఫిర్యాదు చేయ పోవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీ సీఐ నిస్సార్ భాషా , కొత్తపేట ఎస్సై రమేష్, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## యూరియా కొరత లేదు

**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్:** జిల్లాలో యూరియా కొరత లేదని, పంటలకు సరిపడా నిల్వ ఉందని రైతులు ఆందోళన పడాల్సిన పనిలేదని పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి ఎం జగ్గారావు అన్నారు. బుధవారం సత్తెనపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు బి రవిబాబు తో కలిసి ముప్పాళ్ళ మండలంలోని చాగంటి వారి పాలెం రైతు సేవ కేంద్రాన్ని సందర్శించి ఎరువుల అమ్మకాలను డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ నందు నమోదు చేయు ప్రక్రియను పరిశీలించారు. అదేవిధంగా చాగంటి వారి పాలెం రైతులతో మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరత లేదని ,పంటలను సరిపడా యూరియా నిల్వ లు ..ఉన్నాయని తెలిపారు .ఈ కార్యక్రమంలో ముప్పాళ్ళ వ్యవసాయ విస్తరణాధికారి, ఎన్ శేషబాబు, చాగంటి వారి పాలెం రైతు సేవ కేంద్రం, గ్రామ వ్యవసాయ సహాయకురాలు పావని, ఎంపీఈఓ భరత్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వెనిగండ్ల గ్రామ ప్రజల తాగునీటి కష్టాలను తీర్చండి



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని మండల పరిధిలోని వెనిగండ్ల గ్రామ ప్రజల తాగునీటి కష్టాలను ప్రభుత్వం స్పందించి వెంటనే తీర్చాలని గుంటూరు జిల్లా సిపిఐ కార్యదర్శి మాల్యాద్రి పేర్కొన్నారు బుధవారం పొన్నూరు నియోజక భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో వెనిగండ్ల గ్రామ రక్షిత మంచినీటి స్టోరేజ్ ట్యాంక్ ఫిల్టర్ బెడ్లను పరిశీలించారు పరిశీలించడం జరిగినది ఈ కార్యక్రమానికి పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ అధ్యక్షత వహించగా గుంటూరు జిల్లా సిపిఐ కార్యదర్శి కోట మాల్యాద్రి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి లు మాట్లాడుతూ వెనిగండ్ల గ్రామంలో రెండు ఫిల్టర్ బెడ్లకు గాను ఒక ఫిల్టర్ బెడ్ మాత్రమే పని చేస్తూ ఉందని అంతేకాకుండా గ్రామంలో రోజు మార్చి రోజు త్రాగునీరు అందించడం జరుగుతుందని గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు స్టోరేజీ ట్యాంకులో వాటర్ నిల్వ సరిపోకపోవడం వలన ప్రక్క చెరువులోని నీళ్లను స్టోరేజ్ ట్యాంక్ లోకి ఇంజన్ల ద్వారా తోడటంతో పాటు బోరు బావుల ద్వారా గ్రామానికి నీటి సరఫరా చేయటం జరుగుతుందన్నారు గ్రామ అవసరాలకు సరిపడా త్రాగునీరు అందించాలంటే గుంటూరు ఛానల్ నుండి పైపులైన్ల ద్వారా స్టోరేజ్ ట్యాంకును నిప్పించడంతోపాటు రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని గుంటూరు జిల్లాలో ఉన్న అన్ని చెరువులలో నీటిని నింపి జిల్లావ్యాప్తంగా త్రాగునీరు సాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా కౌలు రైతు సంఘం కార్యదర్శి విటల్రెడ్డి వెనిగండ్ల సిపిఐ కార్యదర్శి షేక్ బాసిదు సహాయ కార్యదర్శి సొలస వెంకటేశ్వరరావు రామిశెట్టి శ్రీనివాసరావు బి బాబురావు నౌడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ నిరులలో సాంకేతిక అంశాలపై శిక్షణ




**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్:** విజ్ఞాన్ నిరులా ఇంజనీరింగ్ కాలేజ్ ఫర్ ఉమెన్, గుంటూరు లో "ఇల్యూమినేట్ ఎంపవరింగ్ ది నెక్స్ట్ జనరేషన్ అఫ్ చేంజ్ మేకర్స్" పేరుతో ఎంటర్ప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ వర్క్షాప్ ను ఐఐటీ బాంబే సహకారంతో బుధవారం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హెడ్ సెంటర్ ఫర్ ఇన్నోవేషన్, ఇన్క్యుబేషన్ ఎంటర్ప్రెన్యూర్షిప్, మంతెన శివ పవన్ కుమార్ రాజు, ఐఐటీ బాంబే తరపున రిసోర్స్ పర్సన్ గా హాజరయ్యారు. ఈ వర్క్షాప్లో విద్యార్థులకు వ్యాపార ఆవిష్కరణలు, స్టార్టప్ ప్రారంభ దశలో అవసరమయ్యే నైపుణ్యాలు, ఆలోచనలను వ్యాపార అవకాశాలుగా మలచడం వంటి అంశాలపై పవన్ కుమార్ రాజు విలువైన మార్గదర్శనం అందించారు. ఈ సందర్భంగా కాలేజ్ ప్రిన్సిపల్ డా. పి. రాధిక మాట్లాడుతూ, "ఈ తరహా వర్క్షాప్లు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని, ఆవిష్కరణా దృక్పథాన్ని పెంపొందిస్తాయి. లక్ష్మణ్ నారాయణ, డీన్ ఆర్ డి, విజయ, ఇంట్రెప్రెనేర్షిప్ డెవలప్మెంట్ సెల్ కోఆర్డినేటర్, విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. వర్క్షాప్లో విద్యార్థులు తమ స్టార్టప్ ఆలోచనలను ప్రదర్శించి, నిపుణుల సూచనలు స్వీకరించారు.

# చీఫ్ జస్టిస్ పై దాడి అనాగరికం



ప్రత్తిపాడు:మేజర్ న్యూస్: సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి గారి పైన దాడి అనాగరికమైన చర్య అని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు మాదిగ ఆరోపించారు. బి ఆర్ గవాయి గారి మీద జరిగిన దాడికి నిరసనగా ఈ నెల 17 న మండల కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం పెదనందిపాడు లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి గారు దళితుడు కావడం వల్లే ఈ దాడి జరిగింద నీ పేర్కొన్నారు. ఈ దాడి చేసిన వారి మీద చట్టపరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. దళితులు ఉన్నత స్థానాల్లో కూర్చోవడం కొంతమందికి గిట్టడం లేదు అందుకే ఈ దాడికి తెగ పడుతున్నారు ఇది కేవలం చీఫ్ జస్టిస్ పై దాడి మాత్రమే కాదు దేశ న్యాయవ్యవస్థ మీద ప్రజాస్వామిక స్ఫూర్తి మీద అన్నిటికన్నా ప్రధానంగా రాజ్యాంగ మీద జరిగిన దాడిగా అభివర్ణించారు. అందువల్ల భగవద్గీత బైబిల్ ఖురాన్ కన్నా రాజ్యాంగమే మాకు ముఖ్యం అన్నారు. రాజ్యాంగం కంటే ముందు దళితుల ను పశువుల కన్నా హీనంగా ఈ సమాజంలో చూడబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే మనుషులుగా గుర్తించబడ్డాం అని తెలిపారు. ఆ రాజ్యాంగం వల్లనే గవాయి గారు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కాబడ్డారు .అది జీర్ణించుకోలేకనే ఈ దాడి కి పాల్పడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్ ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు వేమూరి సుదీర్ మాదిగ, ఎమ్ ఎస్ పి రాష్ట్ర నాయకులు కూచిపూడి సత్యం మాదిగ, జిల్లా నాయకులు, హృదయరాజు మాదిగ, సీనియర్ నాయకులు, ప్రత్తిపాడు పెదనండిపాడు మండల ఇంచార్జి దున్న సాంబయ్య మాదిగ ఎమ్ ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు కారుమూరి అంకయ్య మాదిగ, మండల అధ్యక్షులు వరగాని కైసరు మాదిగ, పాలేపు రమేష్ మాదిగ, రాజుపాలెం ఏసుబాబు మాదిగ, తోడేటి రమేష్ మాదిగ,వి రవి వి నాగేశ్వరావు వి బాజీ, ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై రంగోలి పోటీలు



**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ గుంటూరు ఉత్సవ్ ను ఈ నెల 16వ తేదీ నుంచి 19వ తేదీ వరకు ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో రంగోలి పోటీలను బుధవారం నిర్వహించారు. జిఎస్టి జాయింట్ కమిషనర్ బి.గీత మాధురి, సహాయ కమిషనర్ ఆర్ .అనసూయ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు జిల్లా ఉత్సవ్ ను జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు గురువారం ప్రారంభిస్తారని అన్నారు. ఉత్సవ్ కు ప్రత్యేకంగా లోగో తయారు చేయడం జరిగిందని చెప్పారు. జి.ఎస్.టి 2.0 పై వినియోగదారులకు పూర్తి అవగాహన కల్పించేందుకు ఈనెల 16 నుంచి 19వ తేదీ వరకు గుంటూరు జిల్లా ఉత్సవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుంటూరు ఏ.సి కళాశాల ఆడిటోరియం హాల్ లో ఉత్సవ్ జరుగుతుందని అన్నారు. 16వ తేదీ ఉదయం 10 నుంచి రాత్రి 9 గంటల వరకు ఎగ్జిబిషన్, అమ్మ కాలు జరుగుతాయన్నారు. గృహోపకరణాలు, క్రీడా పరికరాలు, జిమ్ ఫిట్నెస్, సోలార్, బుక్స్ స్టేషనరీ, కెమిస్ట్ డ్రగ్గిస్ట్, అన్ని రకాల ఎలక్ట్రానిక్స్ వస్తువులు తదితర వాటికి సంబంధించిన దాదాపు 70 స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. జిల్లా ప్రజలు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## 17వ తేదీ నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి: కంచర్ల జాన్ బాబు మాదిగ



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయి మీద జరిగిన దాడిని ఖండిస్తూ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 17 వ తేదీన పెదకూరపాడు తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగే నిరసన దీక్షకు మండలంలోని అన్ని గ్రామాల ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పల్నాడు జిల్లా కోశాధికారి,ప్రస్తుత పెదకూరపాడు మండల ఇన్చార్జి కంచర్ల జాన్ బాబు మాదిగ కోరారు.

## కీచక ఉపాధ్యాయునికి దేహశుద్ధి, సస్పెన్షన్



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్:** భవిష్యత్ తరానికి విజ్ఞానాన్ని అందించాల్సిన గురువులు కీచకంగా మారి దేహశుద్ధి చేయించుకుంటున్నారు. విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో విషయం తల్లిదండ్రులకు తెలియగా సదరు ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేయటం, విద్యాశాఖ సస్పెండ్ చేయడం చక చకా జరిగిపోయాయి. గ్రామస్తులు అందించిన వివరాలు ప్రకారం...మండలం లోని ఫణిధం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరార్డ్ బాబు అనే ఉపాధ్యాయుడు పాఠశాల లో 10తరగతి విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడని , ఇంటికి వెళ్ళిన విద్యార్థి తల్లిదండ్రులకు వివరించింది. కుటుంబ సభ్యులు పాఠశాలకు చేరుకొని ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదరు ఉపాధ్యాయుడి వద్ద వ్యక్తి గత క్షమాపణ పత్రం రాయించుకొన్నారని తెలిసింది .విద్యాశాఖ అధికారులు విచారణ చేసి కీచక ఉపాధ్యాయిన్ని సస్పెన్షన్ చేశారు. జరార్డ్ బాబు గతంలో పనిచేసిన అబ్బూరు ,ఇతర పాఠశాలలోనూ ఇలాంటి కీచక పనులే చేశాడని చర్చ జరుగుతోంది.



## దుగ్గిరాలలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల గ్రామంలో బుధవారం ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను కూటమి నాయకులు పంపిణీ చేశారు .గ్రామానికి చెందిన సీంబోతుల సాయికృష్ణ 44,100 ,మహమ్మద్ ఫాతిమా నమి కి రూ. 20,684 చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు. కె, శ్రీ అనిత రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు, మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, వల్లూరు నరసింహారావు, పి. హర్ష, జున్ను. ఖాన్, పుట్ట ఏడుకొండలు, బొర్రా వెంకట్రావు, కే .శంకర్, వెంకట్రావు, బాబు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తల్లీ పిల్లకు ఆరోగ్యకరం

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:** ఐసిడిఎస్ పిడుగురాళ్ల ప్రాజెక్టు ఆధ్వర్యంలో పిడుగురాళ్ల చెరువు కట్ట బజార్ 14వ సచివాలయం నందు బుధవారం 8వ రాష్ట్రీయ పోషణ మాసం సందర్భంగా పౌష్టికాహారం పై అంగన్వాడీ పిల్లలకు, తల్లులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిడుగురాళ్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ పి రాజేశ్వరి, సూపర్వైజర్ ఎస్ నాగమణి హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్వాడి విద్యార్థులకు అదేవిధంగా వారి తల్లిదండ్రులకు పౌష్టికాహారం గురించి, ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అంగన్వాడి అధికారులతో పాటు మహిళా పోలీస్ ఓ. అంజలి, ఏఎన్ఎం ఎం. సుజాత, ఆశా వర్కర్లు కే భాగ్యలక్ష్మి, ఎస్ కే బీబీజాన్, అంగన్వాడీ కార్యకర్తలు టీ. లక్ష్మీ దుర్గ, షేక్ హసీనా, పి రత్నకుమారి, ఏ. భూలక్ష్మి, పి. చంద్రమ్మ, జి. అన్నమ్మ, వీ. రూపా, షేక్ ఖుదా జోష్బి తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్ బాల్‌లో విద్యార్థి చుక్కా జోయల్ ప్రతిభ



**పెదకాకాని మేజర్ న్యూస్ :** వివా ది స్కూల్ కు చెందిన 11వ తరగతి విద్యార్థి చుక్కా జోయల్ అక్టోబర్ 5 నుండి 10వ తారీఖు వరకూ జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన 69వ జాతీయ స్కూల్ గేమ్స్ పోటీలలో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించి ప్రతిభ కనబరిచాడని వివా ది స్కూల్ వైస్ చెర్మన్ వాసిరెడ్డి మహదేవ్ తెలిపారు. సెప్టెంబర్ 22 నుండి 25 వరకూ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన రాష్ట్రస్థాయి జట్టు ఎంపికలలో ప్రతిభ కనబరిచి 69వ జాతీయ స్కూల్ గేమ్స్ కు రాష్ట్రజట్టు తరపున ఎంపిక కాబడ్డాడని తెలిపారు. వివా ది స్కూల్ నందు విద్యార్థులకు ఫుట్ బాల్, వాలీబాల్, బాస్కెట్ బాల్, త్రోబాల్, టేబుల్ టెన్నిస్ వంటి క్రీడలలో నిష్ణాతులైన కోచ్ లచే శిక్షణను అందిస్తున్నామని రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడలలో వివా విద్యార్థులు పెద్దమొత్తంలో పాల్గొని రాణించడం సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం చుక్కా జోయల్ ను వివా చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, డైరెక్టర్ ఎల్ టి కమాండర్ కె.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ చదలవాడ సరళ, పిఈటీలు అభినందించారు.

## కాకాని శివాలయములో కానుకల హుండీలు లెక్కింపు



**పెదకాకాని మేజర్ న్యూస్:** పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో బుధవా రము ఉదయం కానుకల హుం డీలను తెరచి కళ్యాణ మండపము నందు లెక్కిం చుట జరిగినదని ఆలయ ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్ తెలిపారు. హుండీల లెక్కింపునకు దేవదాయశాఖ పర్యవేక్షణాధికారిగా జ్యూయలరీ వెరిఫికేషన్ అధికారిణి పి. సైదమ్మబాయి హాజరైనారు. మంగళవారము ఉదయం 9.00 గంటలకు ప్రారంభమ్మైన హుండీల లెక్కింపు కార్యక్రమము సాయంత్రం గం.4.00 గంటల వరకు కొనసాగినది. దేవస్థానమునకు గడిచిన 77 రోజుల కానుకల హుండీల ద్వారా రూ.36,36,324/-లు, అన్నదానము హుండీ ద్వారా రూ.2,05,399/-లు, బంగారము 0.008.500 మి.గ్రా, వెండి 0.340.000 గ్రాములు, యు.యస్.ఎ. 24 డాలర్లు, ఆస్ట్రేలియా 70 డాలర్లు, కెనడా డాలర్లు 50, ఇంగ్లాండు 10 పాండ్లు ఆదాయము వచ్చినదని దేవస్థాన ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపినారు. హుండీ లెక్కింపు నందు దేవస్థాన ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్, కార్యాలయ సిబ్బంది, స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా, పెదకాకానిశాఖ మేనేజర్, సిబ్బంది, శ్రీ నాగేంద్ర దుర్గ దత్తసాయి సేవా సంఘం, గుంటూరు సభ్యులు పాల్గొన్నారు. పెదకాకాని పోలీసు వారు లెక్కింపు ప్రదేశము నందు పర్యవేక్షించినారు.

## రోగి కుటుంబాలకు ఆసరాగా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది



**ప్రత్తిపాడు: మేజర్ న్యూస్:** టీడీపీ పార్టీ పేదలకు, రోగులకు అండగా ఉంటుందని పెదనందిపాడు మండలం టీడీపీ పార్టీ అధ్యక్షులు కోడూరి రాం బాబు అన్నారు. బుధవారం స్థానిక తెదేపా కార్యాలయం లో అనారోగ్యంతో వైద్యం పొందిన నిరుపేద ఏడు కుటుంబాలకు 7 లక్షల 96 వేల 486 రూపాయలు చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు జంపాని హనుమంతరావు మండల మహిళా అధ్యక్షులు ఈశ్వరమ్మ, మండల ఉపాధ్యక్షులు బోలినేని బాల రత్నం,మండల రైతు విభాగం అధ్యక్షులు తుమ్మల సీతారామయ్య,ఐటీడీపి కార్యదర్శి దివి నాగరాజు,మండల క్లస్టర్ కో కన్వీనర్ కొల్లా సురేష్, బొగ్గవరపు చంద్ర శేఖర్, పుసులూరు బూత్ కన్వీనర్ నాగండ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు ఏపీజే అబ్దుల్ కలాం



**ప్రత్తిపాడు మేజర్ న్యూస్:** భారతదేశ మాజీ రాష్ట్రపతి, భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఈరోజు పెదనందిపాడు శాఖా గ్రంథాలయం నందు అబ్దుల్ కలాం చిత్రపటానికి ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు, గ్రంథాలయ నిర్వాహకులు డి శివ నాగేశ్వరరావు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ నాయకులు గేరా మోహనరావు మాట్లాడుతూ 2002- 2007 లో 11 వ భారత రాష్ట్రపతిగా పని చేసి దేశాన్ని సాంకేతికంగా అభివృద్ధి పథంలో పయనింపజేసిన గొప్ప వ్యక్తి అబ్దుల్ కలాం అని, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా పేరుపొంది శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారతదేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన మేధావి, శాస్త్రజ్ఞుడు ఏపీజే అబ్దుల్ కలాం అని, తుది శ్వాస వరకు భారతమాత సేవలో తరించి, యువత భవిత కోసం తపించిన మహా మనిషి ఏపీజే అబ్దుల్ కలాం అని కొనియాడారు. ఆయన జీవితం ప్రజలందరికీ ఆదర్శనీయమని, ప్రజలందరి హృదయాల్లో ఆయన చిరస్మరణీయులుగా ఉన్నారని పేర్కొన్నారు. డి శివనాగేశ్వరరావు మాట్లాడుతూ దేశానికి గొప్ప ఆయుధాలను సమకూర్చి దేశ రక్షణకు ఎనలేని సేవలు అందించి దేశ ప్రజలందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడు ఏపీజే అబ్దుల్ కలాం అని కొనియాడారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జి మంజుల, బి రత్నకుమార్, కే రాజబాబు, పటాన్ గౌస్, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.



## డా. ఎ.పి.జె అబ్దుల్ కలాం గారి
# 94 వ జయంతి వేడుకలు

**ప్రత్తిపాడు:మేజర్ న్యూస్:** అబ్దుల్ కలాం గారి జయంతిని "ప్రపంచ విద్యార్థుల దినోత్సవం"గా జరుపుకుంటారని పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్సస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీరారాఘవయ్య అన్నారు. బుధవారంమాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం 94వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వీర రాఘవయ్య మాట్లాడుతూ భారతదేశం యొక్క మాజీ రాష్ట్రపతిగా మరియు ఒక గొప్ప శాస్త్రవేత్త గా భారతదేశానికి విశేష సేవలందించినారని, అతనికి "మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా" అని పేరు కూడా వచ్చింది అని సూచించినారు. డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం గారు ఏరోనాటికల్ ఇంజనీరింగ్ డిగ్రీని పూర్తీ చేసి తదనంతరం కొంతకాలం ప్రొఫిసర్ గా పనిచేసినారు. ఆ తరువాత డి.అర్.డి.ఓ లో సైంటిస్ట్ గా చేరి ఇస్రో కి మొదటి లంచ్ వెహికల్ %ూూఎ - ×××% కొరకు నాటి ఇస్రో చైర్మన్ సతీష్ ధావన్ గారితో కలిసి పది సంవత్సరాలు పాటు శ్రమించినారు. ఉద్యోగ విరమణ తదనంతరం మద్రాస్ అన్నా యూనివర్సిటీ లో ప్రొఫిసర్ గా జాయిన్ అయిన సందర్భములో 2002 లో నాటి ప్రధాని అతుల్ బిహారి వాజ్పేయి గారి ఆహ్వానం మేరకు నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రొద్భలంతో భారత 11 వ రాష్ట్రపతి గా ఎన్నికై 2007 వరకు రాష్ట్రపతి గా పనిచేసినారు. తరువాత ఎక్కువ సమయం విద్యార్థులతో గడిపిన వారు 27-07-2015 షిల్లాంగ్ ఐ.ఐ.ఎమ్ లో విద్యార్థులకు పాఠాలు చెబుతూ తుది శ్వాస విడిచినారు. అబ్దుల్ కలాం గారిని ఆదర్శనంగా తీసుకొని విద్యార్థులు తమ భవిషత్ ని తీర్చిదిద్దుకోవాలని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమములో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ కే.ప్రతాప్ కుమార్ , ఫీజికల్ డైరెక్టర్ డా.పి. శ్రీనివాస్ , సివిక్స్ డిపార్ట్మెంట్ హెచ్.ఓ.డి శ్రీ కే. శ్రీనివాస్ మూర్తి మరియు అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలు
# తప్పనిసరిగా పాటించాలి

**అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి శ్రీధర్**



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** బాణసంచా దుకాణదారులు ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి శ్రీధర్ తెలిపారు. దీపావళి సందర్భంగా ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అనుమతి పొందిన తర్వాతే విక్రయాలు ప్రారంభించాలని, దుకాణాల్లో అగ్నిమాపక పరికరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

## అబ్దుల్ కలాం సేవలు మరువలేనివి : రమణ

**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** అబ్దుల్ కలాం సేవలు మరువలేనివని పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణ అన్నారు.బుధవారం ఏపీ జె అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా జడ్పీ హైస్కూల్ పెదకూరపాడులో విక్తృత పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు రమణ మాట్లాడుతూ యువకులు ఏపీజే అబ్దుల్ కలాం బాటలో నడవాలని ఆయన సూచించారు.నేటి యువత అబ్దుల్ కలాం ఆదర్శంగా తీసుకొని విద్యారంగంలో అభివృద్ధి చెందాలని వారన్నారు.ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# ఏపీజే అబ్దుల్ కలామ్ కి తెలుగుదేశం పార్టీ ఘన నివాళి

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి... అంటూ యువతను తట్టి లేపిన మహా పురుషుడు దేశం గర్వించదగ్గ నేత భారతదేశ మాజీ రాష్ట్రపతి కీర్తి శేషులు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా నరసరావుపేట పట్టణం లోని స్థానిక పల్నాడు బస్టాండ్ సెంటర్లో గల ఆ మహనీయుని విగ్రహానికి ఘన నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యదర్శి కొట్టా కిరణ్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గట్టుపల్లి సత్యనారాయణ, సెక్రటరీ గూడూరు శేఖర్, పల్నాడు జిల్లా టిడిపి నాయకులు నార్ల మారుతి బాబు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ మహమ్మద్ రఫీ , టిడిపి నాయకులు ఎస్ ఎన్ ఎస్ బుజ్జి, గౌస్ పీరా, భాష, తమ్మి, నజీరు తదితరులు పాల్గొన్నారు.



**ఏపీజే అబ్దుల్ కలాం కి ఘన నివాళి**



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** మాజీ రాష్ట్రపతి ,మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 95 వ జయంతి సందర్భంగా బుధవారం డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి స్థానిక పల్నాడు రోడ్ లోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా ,మాజీ భారత రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 95 వ జయంతి వేడుకలను నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఎటువంటి రాజకీయ ,ఆర్థిక అండదండలు లేకుండా ఒక పేద కుటుంబంలో జన్మించి, ఉన్నత చదువులు చదివి కేవలం తన స్వశక్తితో ,తన మేధస్సుతో భారత రాష్ట్రపతిగా మరియు దేశం గర్వించదగ్గ క్షిపణి శాస్త్రవేత్తగా నేటి యువతకు ఆదర్శంగా నిలిచారని, తన చదువు, మేధస్సు ఈ దేశానికి మరియు పేద ప్రజలకు ఎలా ఉపయోగపడాలి అనేది నిరంతరం ఆలోచన చేస్తూ, పేదలకు ఉపయోగపడే పలు పరికరాలను తయారు చేశారని గుండెకు వేసే స్టెంట్లు పేదలకు ఉపయోగపడేలా కేవలం 60 వేలకు అందుబాటులో తయారు చేశారని, కృత్రిమ కాళ్ళు ,లైట్ వెయిట్ మెటల్స్ ను తయారు చేశారని, పాకిస్తాన్ ను యుద్ధంలో ఓడించిన అగ్ని మిస్సైల్స్ బ్రహ్మోస్ మిస్సైల్స్ ను తయారు చేసి ఈ దేశానికి పేరు తెచ్చారని, ఇటువంటి వ్యక్తి మన దేశానికి రాష్ట్రపతిగా పనిచేయటం మనకు గర్వకారణం అని, ఆయన రచనలు యువతకు ఆదర్శనీయమని, నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

**తెనాలి, మేజర్ న్యూస్:** ప్రకృతి విపత్తుల నుండి సమాజాన్ని కాపాడటానికి పర్యావరణ పరిరక్షణ లో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని రోటరీ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ డాక్టర్ ఎస్ వి రాంప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక ఐతానగర్లోని స్మశాన వాటిక వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల రోటరీ ఆధ్వర్యంలో 37 మొక్కలను నాటడం జరిగిందని తెలిపారు.



ఈ ఏడాదిలోపు కోటి మొక్కలను నాటి సంరక్షించాలని సంకల్పంతో రోటరీ పనిచేస్తుందని వివరించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్ మాట్లాడుతూ పుట్టినరోజు లేదా పెళ్లి సందర్భంగా మరీ ఏ కార్యక్రమానికైనా సరే గుర్తుగా ఒక మొక్కను నాటి పరిరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో మహాప్రస్థాన సేవా సమితి ఐతానగర్ కమిటీ సభ్యులు రోటరీ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావు కార్యదర్శి గుమ్మడి వెంకట్ నారాయణ కోశాధికారి వెంపటి హరిప్రసాద్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ మెంబర్ కన్నెగంటి మురళీకృష్ణ మరియు ఇతర రోటరీ సభ్యులు పాల్గొన్నారు



## సమాజ సేవలో రోటరీ క్లీన్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ముందంజ

**తెనాలి, మేజర్ న్యూస్:** సమాజ సేవలో రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ముందుంటుంది అవసరాలను గుర్తించడమే కాకుండా వాటిని అవసరమైన మేర ఏర్పాటు చేసి వాటిని ప్రజలకు అందుబాటులోకి తేవడం లో రోటరీ సేవలు మరువలేనివని రోటరీ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ డాక్టర్ ఎస్ వి రాంప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక ఐతానగర్ లోని అపర కర్మశాలకు అవసరమైన 60 కుర్చీలు, ఐదు డైనింగ్ టేబుల్స్ ను అపరకర్ణశాల కమిటీకి అందించారు. రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం సభ్యులు సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్ తెనాలి వైకుంఠపురం క్లబ్ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు కార్యదర్శి గుమ్మడి వెంకటనారాయణ కోశాధికారి వెంపటి హరి ప్రసాద్ డిస్ట్రిక్ట్ కేబినెట్ సభ్యులు కన్నెగంటి మురళీకృష్ణ అపర కర్మశాల కమిటీ సభ్యులు మరియు రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

# క్రైస్తవుల రక్షణకు చట్టం కోరుతూ ఈ నెల 30న చలో గుంటూరు కలెక్టరేట్

**గుంటూరు,విద్య మేజర్ న్యూస్:** క్రైస్తవులు పాస్టర్లు చర్చిలో పరిరక్షణకై ప్రత్యేక చట్టం చేయాలని కోరుతూ, పాస్టర్ల గౌరవ వేతనాన్ని 25 వేలకు పెంచాలని కోరుతూ, గుంటూరు నగరం లాంటి కొన్ని పట్టణాలలో క్రైస్తవ సమాధి తోటలకు భూమిని మంజూరు చేయాలని కోరుతూ, క్రైస్తవులకు ప్రత్యేక మంత్రిత్వ శాఖలో ఏర్పాటు చేయాలని, లాంటి 16 డిమాండ్ల పైన 30వ తారీఖున ఉదయం 10 గంటలకి భారీ ర్యాలీ కలెక్టరేట్ వరకు జరుగుతుందని ర్యాలీ నగరంపాలెం బాప్టిస్ట్ చర్చి దగ్గర నుండి గుంటూరు కలెక్టరేట్ వరకు జరుగుతుందని, కలెక్టరేట్ వద్ద పాస్టర్లు క్రైస్తవ విశ్వాసులు మోకాళ్లపై ప్రార్ధనలు చేస్తారని, ఆ తర్వాత రెవెన్యూ కళ్యాణ మండపంలో సభా కార్యక్రమం జరుగుతుందని ఐక్య వ్యవస్థాపకులు డాక్టర్ గోళ్ళమూడి రాజు సుందర్ బాబు, లూథరన్ చర్చి బిషప్ డాక్టర్ వర బాబు, రెవరెండ్ లాభాను సుకుమార్, రెవరెండ్ సుందర్ సింగులు ప్రకటించారు.



**ఈ సందర్భంగా డాక్టర్ గొల్లమూడి మాట్లాడుతూ...** క్రైస్తవ మత బోధకులు కేవలం దైవ వాక్కును మాత్రమే వివరిస్తారని ప్రేమ సమాధానం లాంటి విషయాలపై మాట్లాడుతారని చర్చిలలో ఎటువంటి తీవ్రవాద కలిగించే మాటలు బోధనలు జరగని, అటువంటి శాంతియుత కేంద్రాలైన చర్చిలపై దాడులు చేయడం ఎంతవరకు సమంజసమని డాక్టర్ గొల్లమూడి అన్నారు.సెప్టెంబర్ 16న కేంద్ర ప్రభుత్వానికి భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయ్, మత మార్పిడి వ్యతిరేక చట్టాల పైన వ్యాఖ్యానించి కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చినందునే, ఆయనను బెదిరించే ధోరణిలో సనాతన భావాలు కలిగిన ఒక న్యాయవాది బూటు విసిరి ప్రధాన న్యాయమూర్తిని అవమానించారని, ఇది రాజ్యాంగ ద్రోహం అనే రాజ ద్రోహం అని అటువంటి న్యాయవాదిని ఉరితీయాలని డాక్టర్ గొల్లమూడి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 30వ తారీఖున జరిగే పాస్టర్లు క్రైస్తవుల ర్యాలీకి కుల పట్టింపులు లేకుండా చర్చిల డినామినేషన్లు భేదం లేకుండా వేల సంఖ్యలో కథలు రావాలని లూథరన్ చర్చికి సంబంధించిన బిషప్ రెవరెండ్ వర బాబు క్రైస్తవులకు విజ్ఞప్తి చేశారు. పాస్టర్ల గెట్ టుగెదర్ లో మాట్లాడిన వారిలో లాభాను సుకుమార్ జగన్ ప్రార్ధన మందిరం పాస్టర్ పి సురేష్, వట్టిచెరుకూరు మండల పాస్టర్ల అధ్యక్షులు రెవరెండ్ సుందర్ సింగ్, విధవ సంఘం అధ్యక్షురాలు బేతపూడి భారతి, కార్యదర్శి ద్వారా వెంకటరత్నం ఐక్య గుంటూరు నగర కార్యదర్శి మునిపల్లి పండు, ప్రముఖ క్రైస్తవ నాయకుడు చిన్నం డేవిడ్ విలియమ్స్ పాల్గొని ప్రసంగించార. పాస్టర్లు సమావేశంలో అమరావతి తాడికొండ పెదకాకాని గుంటూరు రూరల్ మండలం వట్టిచెరుకూరు కాకుమాను పెదనందిపాడు చేబ్రోలు లకు చెందిన పలువురు పాస్టర్లు పాల్గొని అక్టోబర్ 30 తారీకు కార్యక్రమానికి పూర్తిగా సహకరిస్తామని చట్టం వచ్చేవరకు నిలబడి ఉద్యమం ఇస్తామని ప్రతిజ్ఞ చేశారు.



## వృద్ధాలు మురుగుకాల్వల్లో వేయవద్దు

**తెనాలి, మేజర్ న్యూస్:** మురుగు కాల్వల్లో వ్యర్థాలు వేయడం వలన పారుదల నిలిచిపోతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక పేర్కొన్నారు. తద్వారా దుర్గంధంతో పాటు దోమల బెడద పెరుగుతోందన్నారు. 18వ వార్డులో బుధవారం జరుగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య పనులను ఆమె పరిశీలించారు. వార్డులోని మురుగు కాల్వల పూడికతీత పనులు చేయించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఎవరు మురుగు కాల్వల్లో వ్యర్థాలు వేయవద్దని సూచించారు. అలాగే కాల్వలపై ఎటువంటి రాళ్లు ఏర్పాటు చేయవద్దు అన్నారు. మున్సిపల్, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

# రౌడీషీటర్ల కదలికపై ప్రత్యేక నిఘా



### హద్దు దాటితే కఠిన చర్యలు- జిల్లా ఎస్పీ జిందాల్

**తెనాలి, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెనాలిలోని పోలీస్‌స్టేషన్లను ఆకస్మికంగా సందర్శించారు. ఆయా స్టేషన్లలో కేసుల వివరాలపై డీఎస్పీ జనార్ధనరావు, సీఐ లతో చర్చించి రికార్డులను పరిశీలించారు. అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. తెనాలి వన్ టౌన్, టూ టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీయిజం అదుపులోకి తీసుకువచ్చేందుకు కఠినమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రౌడీషీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంటుందని హద్దు దాటితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఆదివారం రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. ఆయా స్టేషన్ పరిధిలో గంజాయి, రౌడీ షీటర్ల యాక్టివిటీస్ గురించి వివరాలు తెలుసుకున్నారు. తెనాలి పరిసర ప్రాంతాల్లో ఇటీవల రౌడీయిజం పెరుగుతుందన్నారు. దీనిపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. అలాగే గంజాయిని అమ్మినా, కొనుగోలు చేసినా ఎవ్వరినీ ఉపేక్షించబోమని అరెస్టు చేస్తామని తెలిపారు. మహిళల భద్రత విషయంలోనూ రాజీ పడే ప్రశ్నే లేదని అన్నారు. ఇప్పటికే పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని చెబుతూ ప్రజలు, ప్రాంతాలు ప్రశాంతంగా ఉండాలని ఎస్పీ తెలియజేశారు. మహిళల భద్రతకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని, పాఠశాలలు, కళాశాలల వద్ద డ్రోన్ నిఘా ఉంటుందని, నిత్యం నిఘా ఉంచేందుకు శక్తి టీమ్స్ పనిచేస్తున్నాయని చెప్పారు. ఏదైనా అవాంఛనీయ ఘటనలు జరిగితే కేసులు నమోదు చేసి, 60 రోజులలో ఛార్జ్ షీట్ దాఖలు చేస్తామని, కఠిన శిక్షలు అమలయ్యేలా చర్యలు ఉంటాయన్నారు. రాత్రి సమయాలలో మద్యం సేవించి, అనవసరంగా తిరిగి, అల్లర్లు సృష్టించే వారిపై కేసులు నమోదు చేస్తామని, రాత్రి వేళల్లో పోలీస్ బీట్ పెంచుతామన్నారు. ఇటీవల సైబర్ క్రైమ్స్ కూడా పెరిగిపోయాయని, వివిధ రూపాలలో బెదిరించి బ్యాంకు ఖాతాలోని సొమ్మును కాజేస్తున్నారన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి సమస్య ఎదురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలన్నారు. ఎస్పీ తో పాటు డిఎస్పి జనార్దన రావు, పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



## నిర్భాగ్యుడిగా మారిన రాజుపాలెం జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కేదారి రమేష్



**రాజుపాలెం మేజర్ న్యూస్:** మండల హెడ్ క్వార్టర్ రాజుపాలెం ప్రధాన రహదారిపై బ్యాంకు పక్కన కొన్ని సంవత్సరాల నుండి షాప్ పెట్టుకుని జీవనం సాగిస్తున్న జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కేదారి రమేష్, హఠాత్తుగా రోడ్డు విస్తరణలో తన షాపు తొలగించాలని అధికారులు సూచించడంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయి నిర్భాగ్యుడిగా మారిపోయానని తన ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం, క్రియాశీలకంగా పనిచేసినటువంటి కేదారి రమేష్ ను జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, ( డిప్యూటీ సీఎం ) పట్టించుకోవాలని, తనకు న్యాయం చేయాలని, సహాయ సహకార అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఏ కార్యక్రమం ఉన్న ముందుండి నడిపించాడని, సభ్యత్వ నమోదు కార్యక్రమ సమయంలో గ్రామ గ్రామాన తిరిగి సభ్యత్వాలు రాయించాడని, జనసేన పార్టీకి సంబంధించిన జిల్లా మరియు నియోజకవర్గ నాయకులు ఎవరు వస్తున్న, తనకు తెలిసిన గ్రామ ప్రజలను, కార్యకర్తలందరికీ, పిలిచి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేవాడు, తనకు ఉన్నదాంట్లో వచ్చిన వాళ్లందరికీ టి, స్నాక్స్ అందించేవారు. జనసేన పార్టీకి సంబంధించి ఏ కార్యక్రమం ఉన్న బ్యానర్స్ వేయించేవాడని, పార్టీ అధికారంలోకి వచ్చాక ఎటువంటి పదవులు రాకపోయినా పార్టీని నమ్ముకుని ఉన్నటువంటి కేదారి రమేష్ కు పార్టీ అండగా ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

## కొండమోడు జంక్షన్ లో వ్యక్తి మృతి



**రాజుపాలెం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కొండమోడు జంక్షన్ ఆంజనేయస్వామి దేవాలయం పక్కన నరసరావుపేట మండలం, పెట్లూరివారిపాలెం గ్రామానికి చెందిన నందిగం ప్రభుదాస్, తండ్రి కోటయ్య, 40 సంవత్సరాలు ఉన్న వ్యక్తి మృతి చెందినట్లు సమాచారం, మద్యం తాగి తాగి గొంతు ఎండిపోయి మృతి చెంది ఉండొచ్చని స్థానికుల సమాచారం, స్థానికుల సమాచారంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి, పోస్టుమార్టం నిమిత్తం సత్తనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

## అన్న క్యాంటీన్ల పరిసరాల్లో మొక్కలు నాటండి: కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు మేజర్ న్యూస్:** నగరపాలక సంస్థ పరిధిలో అన్న క్యాంటీన్ల పరిసరాల్లో ఆహ్లాదాన్ని అందించేలా మొక్కలు నాటాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అక్షయ పాత్ర సిబ్బందిని ఆదేశించారు. బుధవారం పల్నాడు బస్టాండ్ లోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, అన్న క్యాంటీన్లలో పచ్చదనం ఉండేలా మొక్కలను జీఎంసి నుండి అందిస్తున్నామని, వాటిని అక్షయ పాత్ర సిబ్బంది నాటి పర్యవేక్షణ చేయాలన్నారు. క్యాంటీన్ పరిసరాల పరిశుభ్రంకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నోడల్ అధికారులు తమకు కేటాయించిన క్యాంటీన్లల్లో మౌలిక వసతులు, ఆహార సరఫరాలను ప్రతి రోజు పరిశీలించాలన్నారు. ప్రధానంగా త్రాగునీరు, పారిశుధ్యం మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. క్యాంటీన్లకు వచ్చే ప్రతి ఒక్కరికీ ఆహారం అందేలా ఇండెంట్ ఉండాలన్నారు.

## దుర్గి కేంద్రంగా గురజాల డివిజన్ ఎస్ జి ఎఫ్ క్రీడలు 17న ప్రారంభం



**దుర్గి మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా దుర్గి మండలం కేంద్రంగా గురజాల డివిజన్ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలు ఈ నెల 17 వ తేదీన జరగనున్నాయి. యోగా, చెస్, బ్యాడ్మింటన్ విభాగాల్లో పోటీలు దుర్గి మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు డివిజన్ కోఆర్డినేటర్ బండ్ల ప్రసాద్ తెలిపారు.క్రీడల ద్వారా విద్యార్థులలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, పోటీ మనస్తత్వం పెంపొందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ క్రీడల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని ఆయన సూచించారు. విజేతలకు గుర్తింపు పత్రాలు, మెడల్స్ అందజేయనున్నట్లు చెప్పారు.



## విధులకు సకాలంలో హాజరుకావాలి

**తెనాలి, మేజర్ న్యూస్:** విధులకు సకాలంలో హాజరు కావాలని మున్సిపల్ కమిషనర్ జాగారపు రామ అప్పలనాయుడు అదేశించారు. పట్టణంలోని 9వ పారిశుద్ధ్య డివిజన్ కార్యాలయాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. అంటెడెన్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. అవిరాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం 25వ వార్డులో అసంపూర్తిగా ఉన్న గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ను పరిశీలించి వెంటనే దానిని ఉపయోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం 28వ వార్డులోని అర్బన్ హెల్త్ సెంటర్‌ను పరిశీలించి దాని వివరాలు అడిగి తెసుకున్నారు. వెంటనే దానిని ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట పలువురు అధికారులు, సిబ్బంది ఉన్నారు.



## సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన డాక్టర్ ఆర్ శ్రీనివాస్

రాజుపాలెం మేజర్ న్యూస్: సిపిఆర్, హృదయ శ్వాస కోశ పునర్జీవనం పైన శిక్షణ అందించిన డాక్టర్ ఆర్ శ్రీనివాస్, బుధవారం పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం కోట నెమలిపురి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సి పి ఆర్ పైన శిక్షణ, ప్రతిజ్ఞ చేయించడం జరిగింది, ఇది ఎవరైనా శ్వాస తీసుకోవడంలో తేడా, హృదయ స్పందన ఆగిపోయి నప్పుడు చేసే అత్యవసర సమయంలో ప్రాణాలను కాపాడే ప్రక్రియ అని తెలియపరిచారు, సిపిఆర్ అనగా సి కార్డియో గుండెకు సంబంధించినది, పి పల్మనరీ ఊపిరితిత్తులకు సంబంధించినది. ఆర్ . రిసషిటేషన్ పునరుద్ధరణ లేదా తిరిగి బ్రతికించడం అని తెలియజేశారు, అక్కడికి వచ్చిన ప్రజలందరిచేత ప్రతిజ్ఞ చేయించి సిపిఆర్ పైన శిక్షణ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ప్రియదర్శిని, ఏ ఎన్ ఎం లు నాగమణి, మస్తాన్ బి, ఆశాలు సుజాత, ఆయుష్ సిబ్బంది లక్ష్మీనారాయణ, యోగా టీచర్ వెంకటరమణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు, ఈ శిక్షణ కార్యక్రమం ఈ వారం రోజులు ప్రతి గ్రామంలో ఉంటుందని డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి తెలియపరిచారు.

# నీటి వనరుల సంరక్షణకు కృషి చేయాలి



**దుర్గి మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా దుర్గి మండలంలోని గజాపురం గ్రామంలో జిల్లానీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు ఎం. సిద్దలింగమూర్తి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు తదితర ప్రదేశాలలో రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ (వర్షపు నీటి సేకరణ నిర్మాణాలు) ఏర్పాటు చేయాలని సూచనలు జారీ చేశారు.నీటి వనరులను సంరక్షించడం, భూగర్భ జలస్థాయిలను పెంపొందించడం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ సూచనలు ఎంతో కీలకమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో కూడా మాట్లాడుతూ, వర్షపు నీటిని వృథా చేయకుండా ఆయా ప్రదేశాలలో నీటి నిల్వ వ్యవస్థలను ఏర్పాటు చేయడం ద్వారా గ్రామాభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కొరటా మల్లికార్జున రావు, టి ఏ గోవింద్ నాయక్, బి ఎఫ్ టి శిరీష పాల్గొన్నారు.

# వైసీపీ ఆధ్వర్యంలో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టణంలో వైఎస్ఆర్ పార్టీ కాసు మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం విగ్రహం కు పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి ఆయన జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ శెట్టుపల్లి పూర్ణ మాట్లాడుతూ.. అబ్దుల్ కలాం కడు పేదరికంలో పుట్టి, పూరి గుడిసెలో నివాసం ఉంటూ, వీధి దీపాల వెలుగులో చదువుకొని ,పేపర్ బాయ్ గా పనిచేస్తూ గొప్ప విద్యావంతుడైనారు, భారతదేశంలో శాస్త్రవేత్తల రంగానికి పునాది వేసిన వ్యక్తి అబ్దుల్ కలాం అన్నారు. భారత దేశ రక్షణ విభాగానికి పనిచేసి, భారతదేశం ప్రపంచ దేశాలను ఏదిరించే స్థాయికి తీసుకువచ్చిన ఘనత అబ్దుల్ కలాం ది అన్నారు. భారతదేశ యువత కలలు కనండి ఆ కలలు సహకారం అవ్వటానికి కృషి చేయండి అని సందేశం ఇచ్చిన మహనీయుడు అబ్దుల్ కలాం అన్నారు. దేశానికి రాష్ట్రపతి పదవి చేసిన మహనీయులలో దేశం గర్వించదగ్గ వ్యక్తి అబ్దుల్ కలాం అన్నారు. అబ్దుల్ కలాం సేవలకు భారతదేశం ఆయనకు భారతరత్న అవార్డ్ంచి ఘనంగా నివాళులు అర్పించింది. క్రమశిక్షణ, దేశభక్తి, విజయాన్ని సాధించాలనే సంకల్పాన్ని యువతలో పెంపొందించేందుకు ఆయన చేసిన రచనలు కూడా స్ఫూర్తిదాయకం అన్నారు. అటువంటి మహనీయుల మార్గదర్శకంలో వైయస్ఆర్సీపీ ముందుకు సాగుతూ.. సమాజంలో మార్పుకు, అభివృద్ధికి పాటుపడుతోంది అన్నారు. అబ్దుల్ కలాం అందించిన స్ఫూర్తి కి అనుగుణంగానే గత ఐదేళ్ల పాలనలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విద్యా, సాంకేతిక రంగాల్లో అనేక సంస్కరణలను తీసుకువచ్చారు. విద్యతోనే ప్రయోజకులవుతారని అన్నారు. అలాంటి మహనీయుడి ఆశయాలు ప్రజల్లోకి తీసుకెళ్తూ ఆయనకు నివాళులు అర్పించడం పౌరుడుగా మన బాధ్యతలు, మన అదృష్టంగా భావిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిడుగురాళ్ల పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులు మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ దర్యావలి, నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జైలావుద్దీన్, పట్టణ అధ్యక్షులు మాదాల కిరణ్ కుమార్, మండల కన్వీనర్ చింత సుబ్బారెడ్డి, జిల్లా యూత్ విభాగం వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ జబీర్, జిల్లా మైనారిటీ కార్యదర్శి షేక్ జానీ బాబు, టౌన్ మాజీ మైనార్టీ సెల్ అధ్యక్షులు యూసుఫ్ జానీ, టౌన్ స్టూడెంట్ వింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ యాసిన్ వైసీపీ నాయకులు బేగ్ యాసిన్, 13 వార్డు కౌన్సిలర్ షేక్ కరిముల్లా టౌన్ ఎడ్యుకేటివ్ నెంబర్ కమాన్ కట్ట భాష, వైసీపీ నాయకులు ఎండి షరీఫ్, ఎండి అస్సలం స్పోర్ట్స్, 29వ వార్డు షేక్ సైదా వలి, షేక్ అల్లా బొక్ష, షేక్ లారీ జానీ, షేక్ సైదా సైకిల్ షాప్ షేక్ జానీ, గుర్రం అప్పి రెడ్డి, కందులూరి శివయ్య, మాయల వెంకటరామిరెడ్డి, కాలే మాణిక్యరావు, చిట్టిబోయిన నరసింహారావు యాదవ్, చింతల జానకి రామయ్య, అందుగుల శివ, షేక్ రహీమ్, జానపాడు ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

# ఉదయపూర్ పర్యాటక ప్రాంతాలను సందర్శించిన మంత్రి కందుల దుర్గేష్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** అక్టోబర్ 14,15 తేదీల్లో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన జరిగిన కాన్ఫరెన్స్ కు హాజరై, సమావేశం ముగిసిన అనంతరం ఉదయ పూర్ లోని ప్రఖ్యాత పర్యాటక ప్రాంతాలను మంత్రి కందుల దుర్గేష్ సందర్శించారు. ఈ సందర్భంగా బోట్ లో వెళ్లి కృత్రిమ మంచినీటి సరస్సు లేక్ పిచోలా ను సందర్శించారు. అక్కడే ఉన్న జగ్ నివాస్, జగ్ మందిర్ లను దర్శించారు. అక్కడి కోట చారిత్రక వైభవాన్ని స్థానిక గైడ్స్ ద్వారా తెలుసుకున్నారు. అనంతరం ఉదయపూర్ మాన్సూన్ ప్యాలెస్ ను సందర్శించి కలియ తిరిగారు. అక్కడ చారిత్రక విశేషాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ భారతదేశంలోని అత్యంత అందమైన నగరాల్లో సరస్సుల నగరంగా పేరుగాంచిన ఉదయపూర్ ఒకటని కొనియాడారు. పెద్ద రాజభవనాలు, ప్రశాంతమైన సరస్సులు, చారిత్రక కోటలు ఇక్కడి వైభవాన్ని ప్రతిబింబిస్తున్నాయన్నారు. ఈ పర్యాటక పర్యటన అనంతరం ఆంధ్ర ప్రదేశ్ లోని పర్యాటక ప్రాంతాల్లో ఇక్కడ అవలంబిస్తున్న విధానాలు అమలు చేస్తే బాగుంటుందనిపించింది అన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్:** ఉద్యోగుల వ్యక్తిగత, సామూహిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎన్ఎస్ జెసి ఓ అండ్ ఎం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మురళీధర్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్క్ చార్జ్డ్ ఎంప్లాయిస్ స్టేట్ అసోసియేషన్ ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కాబడిన జె నాగేశ్వరరావు డివిజనల్ ఏఈ మురళీధర్ అందించారు. బుధవారం%ఎ%ఎన్.ఎస్. పి కార్యాలయం ఆవరణంలో ఉన్న యూనియన్ కార్యాలయంలో అభినందన సభ నిర్వహించారు. సభా కార్యక్రమంలో మురళీధర్ మాట్లాడుతూ రాష్ట్ర కార్యదర్శిగా పదవి రావటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మేనేజర్ ఎంవి సుబ్బారెడ్డి , ఆంధ్రప్రదేశ్ వర్క్ చార్జ్డ్ సత్తనపల్లి డివిజన్ యూనిట్ బ్రాంచ్ అధ్యక్షులు ఎం మరియదాసు ,ప్రధాన కార్యదర్శి ఉడుముల శ్రీనివాసరెడ్డి. నాయకులు ప్రసన్నాంజనేయులు, శంకర్రావు,సాల్మన్ రాజ్, టి శ్రీనివాస్. బ్రహ్మానందం, మేరీలు, సాహెబ్. ఆంజనేయుల, ప్రకాష్, పిడబ్ల్యుడి వర్క్ షాప్ అండ్ కెనాల్స్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ కార్యదర్శి కంబాల శ్రీనివాస్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, దుర్గేష్, అనూష, సుందర్ రావు. అసోసియేషన్ సభ్యులు వర్క్ ఇన్స్పెక్టర్స్, లస్కర్లు. ఎన్ ఎస్ కెనాల్స్ అధికారులు సిబ్బంది తదితరులు నాగేశ్వరరావు ని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆంధ్రప్రదేశ్ సెకండరీ హెల్త్ నూతన డైరెక్టర్ గా శ్రీ కె.వి.యన్. చక్రధర్ బాబు



**గుంటూరు, మేజర్ న్యూస్:** గురువారం నాడు తాడేపల్లిలోని రాష్ట్ర కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. విజిలెన్స్ అధికారి డాక్టర్ బిసికె నాయక్, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ కార్యాలయ సిబ్బంది నూతన డైరెక్టర్ ను మర్యాద పూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. చక్రధర్ బాబు మాట్లాడుతూ... సెకండరీ హెల్త్ లోని అన్ని జిల్లా, ప్రాంతీయ, కమ్యూనిటీ ఆసుపత్రుల్లో సేవల బలోపేతం, ఆధునిక సాంకేతికత వినియోగం, ప్రజలకు సమర్థవంతమైన వైద్య సేవల అందుబాటు, సేవల అమలు, వ్యవస్థలో పారదర్శకతను పెంపొందించడం తన ప్రధాన ప్రాధాన్యాలుగా పేర్కొన్నారు. అలాగే, ప్రభుత్వ విధానాల అమలులో వైద్యసిబ్బంది చురుకైన భాగస్వామ్యం ద్వారా సెకండరీ హెల్త్ ఆసుపత్రులు మరింత సమర్థంగా సేవలందిచేలా చర్యలు చేరపడతానని ఆయన తెలిపారు.

# ఎటువంటి పొరపాట్లు జరక్కుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన మంత్రి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** కర్నూలులో ప్రధాని మోదీ సభకు పక్కాగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. 4 లక్షలమంది ప్రజలు ఈ సభకు తరలి వస్తారన్న అంచనాల నేపథ్యంలో ట్రాన్స్ పోర్టేషన్ పై కీలక చర్చలు నిర్వహిస్తున్నారు. మంత్రి నారాయణ ఆధ్వర్యంలో ట్రాన్స్ పోర్టేషన్ పై అధికారులు సమీక్ష నిర్వహించారు. కర్నూలు కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో బుధవారం రాత్రి సమీక్ష జరిగింది. వాహనాల మొబిలైజేషన్, పార్కింగ్ ప్లేస్ లు, ట్రాఫిక్ క్లియరెన్స్ లకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ సమీక్షలో ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాల కృష్ణ, ట్రాన్స్ పోర్టేషన్ కోఆర్డినేటర్ మల్లికార్జున్ %ు౯ూూ%, ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఎంపీడీవోలు, మున్సిపల్ ఆఫీసర్లు, జడ్పీ సీఈఓ, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు. ప్రజా రవాణా విషయంలో ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూడాలని మంత్రి నారాయణ, అధికారులను ఆదేశించారు. సభా వేదిక వద్ద పార్కింగ్ విషయంలో ఇబ్బందులు లేకుండా ముందుగానే వివిధ జిల్లాల నాయకులకు కీలక సూచనలు చేశారు. వారికి కేటాయించిన పార్కింగ్ ప్లేస్ ల వద్దకే వాహనాలు తీసుకెళ్లేలా అవగాహన కల్పించారు. ట్రాఫిక్ జామ్ లు లేకుండా నిరంతరం సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించి, కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా వారికి ఆదేశాలు జారీ చేస్తారు. వాహనాలలో వచ్చేవారు విధిగా రూట్ మ్యాప్ ఫాలో కావాలని ఆదేశించారు. పోలీస్ డిపార్ట్ మెంట్, రవాణా శాఖ అధికారులు, సిబ్బందితో కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బంది సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు మంత్రి నారాయణ.

# పక్షవాతం తర్వాత జీవితాన్ని తిరిగి పొందటం ఎలా ?

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరులో నేడు లలితా హాస్పిటల్ లో పక్షవాతం తరువాత జీవితాన్ని తిరిగి ఎలా పొందవచ్చు అనే విషయంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు బుధవారం స్థానిక వైద్యులు వెల్లడించారు. గురువారం ఉదయం 10:00 - 12:00 మధ్య కొత్తపేట గణేష్ మహల్ ప్రక్కన ఉన్న.లలితా హాస్పిటల్ పి వి ఎస్ ప్రాంగణంలో డాక్టర్ విజయ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. లలితా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, కొత్తపేటలో అక్టోబర్ నెలను పక్షవాతం అవగాహన మాసంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా , ప్రత్యేక "స్ట్రోక్స్ సర్వైవర్స్, కేర్ గివర్స్ మీట్" అనే కార్యక్రమం నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో న్యూరాలజీ ఫాకల్టీ ప్రముఖ ఐ ఎస్ ఏ న్యూరాలజిస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ పి.విజయ తో పాటుగా డాక్టర్ యు. వీరమ్మ, డాక్టర్ రేష్మ ,డాక్టర్ ఉషాకిరణ్ బెహరా, డాక్టర్ భార్గవి దేవి ,డాక్టర్ అజ్మానాజ్ , న్యూరో సర్జన్స్ డాక్టర్ ఎన్.శ్రీనివస రావు , డాక్టర్ సృజన, సైకలజిస్టులు డాక్టర్ అజయ్, డాక్టర్ సరోజ , జనరల్ మెడిసిన్ డాక్టర్లు, లైఫ్ స్టయిల్ కౌన్సిలర్, ఫిజియోథెరపిడాక్టర్లు, డైటిషియన్ల నిపుణుల బృందం పాల్గొని సందేహాలను నివృత్తి చేస్తారు. పక్షవాతం నుంచి కోలుకుంటున్నవారు (స్ట్రోక్ హీరోలు) , వారి కుటుంబ సభ్యులు పాల్గొని రికవరీ ప్రయాణం వివరించి ఇతరులకు ప్రేరణగా మారతారు.

*ప్రత్యేక ఉద్దేశ్యం:*



పేషంట్లు మరియు వారి కుటుంబాలు రికవరీ మార్గాలు, రోజువారీ జీవనశైలిలో తీసుకోవలసిన జాగ్రత్తలను తెలుసుకోవడం. సామాజిక, ఉద్యోగ, సెక్సువల్, మానసిక ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పిస్తారు. స్ట్రోక్ సర్వైవర్స్ రోల్ మోడల్ గా మారి, ఇతరులకు ప్రేరణ కల్పించడం తమ ఉద్దేశమని చెప్పారు.పక్షవాతం నుంచి కోలుకున్న వారి కథనాలు అనుభవాలు నిపుణులచే పక్షవాతం, బ్రెయిన్ హెల్త్ పై అవగాహన కల్పిస్తారు. సందేహాల నివృత్తి ,ఉచిత ఫిజియోథెరపీ, డైట్ కౌన్సిలింగ్ పక్షవాతం పెషంట్లు, వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమాన్ని వినియోగించు కోవాలని విజ్ఞప్తి చేశారు..మరిన్ని వివరాలకు ఈ దిగువ తెలిపిన 94907 59378 ఫోన్ నెంబర్లు సంప్రదించవచ్చని చెప్పారు.

